నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



## నగరం గజ గజ

జూబ్లీహిల్స్, డిసెంబర్7 : గ్రేటర్‌పై చలి పంజా విసురుతోంది. మిజ్‌గాం తుఫాను ప్రభావంతో చల్లని గాలులతో చలి తీవ్రత మరింత పెరిగింది. పగలంతా పొగమంచు కప్పేసింది. దీంతో నగరవాసులు చలికి వణికిపోయారు. గురువారం నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 25.4, కనిష్ఠ ఉష్ణోగ్రత 20.4 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 74 శాతంగా నమోదైందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

రోజు రోజుకూ పెరుగుతున్న బాధితులు

బస్తీ దవాఖానల్లో రోగులకు పరీక్షలు

నవంబర్ నుంచి ఇప్పటి వరకు 315 కేసులు



8

# డెంగీతో జాగ్రత్త

## గ్రేటర్‌లో దడ పుట్టిస్తున్న డెంగీ ఫీవర్

**గ్రేటర్‌లో డెంగీ జ్వరం మరోసారి దడ పుట్టిస్తోంది.** నగరంలో దోమల వృద్ధి కారణంగా డెంగీ బాధితుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో గడిచిన సంవత్సర కాలంలో గ్రేటర్ వ్యాప్తంగా సుమారు 3000కు పైగా డెంగీ కేసులు నమోదైనట్లు అధికారిక రికార్డుల ద్వారా తెలుస్తోంది. గత నవంబర్ నుంచి ఇప్పటి వరకు 315 డెంగీ కేసులు నమోదయ్యాయి. అయితే ఇప్పటికే రోగులకు బస్తీ దవాఖానల్లో డెంగీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పేషెంట్ పరిస్థితి తీవ్రంగా ఉంటే గాంధీ, ఉస్మానియా, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు రెఫర్ చేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి, రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డా.వెంకటేశ్వర్లు వెల్లడించారు.

**- సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)**






## మోసపోకముందే..
# తేరుకోండి

**《 పార్సిల్ పేరుతో సైబర్ వల 》**

- హడలిపోయి చిక్కిపోతున్న బాధితులు
- కుటుంబ సభ్యులతో చర్చించండి
- పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సైబర్ చీటర్లకు చెక్ పెట్టండి

2

**యూకే నుంచి మీకు పార్సిల్ వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన కొరియర్‌ను మేం ఎక్కువ రోజులు డిపాజిట్ ఉంచుకోలేము. దీనికి డెలివరీ చార్జీలు పే చేయలేదు... స్కాన్ చేస్తే అందులో పౌండ్స్ ఉన్నాయని ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి అంటూ ఒకరి బెదిరింపులు.**

**మీ పేరుతో ఆఫ్రికా నుంచి పార్సిల్ వచ్చింది. అందులో డ్రగ్స్ ఉన్నాయి. మేం దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తున్నాం. మేం ముంబై ఎయిర్ పోర్టు నుంచి మాట్లాడుతున్నామంటూ మరొకరి బెదిరింపులు.**

**ఇలాంటి బెదిరింపులతో** హడలిపోయి బాధితులు వెంటనే సైబర్ నేరగాళ్లు సూచించే ఖాతాలలో డబ్బు డిపాజిట్ చేస్తూ మోసానికి గురవుతున్నారు. డబ్బు చెల్లించక ముందే బాధితులు ఒక్క నిమిషం ఆగండి. ఆలోచించండి. మిత్రులు, కుటుంబ సభ్యుల సహకారం తీసుకోండి. ఒక్కసారి ఫోన్ చేసి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని పోలీసులకు తెలుపండి. మీకు సహాయం చేసేందుకు చాలా మంది ముందుకు వస్తారు. అంతే కానీ ఎవరికైనా చెబితే పరువు పోతుందని కొందరు, వచ్చే పార్సిల్‌లో డాలర్లు, పౌండ్స్ ఉన్నాయి, ఇతరులకు తెలిస్తే కష్టమనే అత్యాశతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి విలవిలలాడుతున్నారు. మోసపోకముందే.. తేరుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

**- సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)**



## వీకెండ్ థియేటర్ షో

మనం థియేటర్ ఆధ్వర్యంలో నాటకోత్సవం

నేటి రాత్రి 7:30గంటలకు గచ్చిబౌలిలో..

5




## హలో హైదరాబాద్
# చలో కన్యాకుమారి

ల‌దాఖ్ నుంచి నగరానికి సైక్లింగ్ బృందం

కొంపల్లిలో సైక్లింగ్ బృందానికి ఘన స్వాగతం

సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ) : లదాఖ్ నుంచి హైదరాబాద్ వరకు 2500 కిలో మీటర్లు సైక్లింగ్ యాత్ర చేసి గురువారం ఉదయం 6 గంటలకు కొంపల్లిలోని డెకథ్లాన్‌కు చేరుకున్న 13 మంది రైడర్స్‌కు అభిమానులు స్వాగతం పలికారు. ఈ యాత్ర మరో 1300 కిలో మీటర్లు పూర్తి చేసుకుని కన్యాకుమారి చేరుకోనున్నదని హెచ్‌సీజీ ఫౌండర్ నందనూరి రవీందర్ తెలిపారు. దేశ వ్యాప్తంగా సైక్లింగ్ యాత్రకు విశేష ఆదరణ లభిస్తుందని చెప్పారు.